# సాంకేతిక ఆవిష్కరణలకు నైతికత తోడవ్వాలి

## టెక్నాలజీని బాధ్యతగా వాడుకోకపోతే భారీ విధ్వంసం • ఒక్క కాలర్ ట్యూన్‌తో సైబర్ నేరాలను నిరోధించలేమని కేంద్రం గుర్తించాలి

- టెక్నాలజీతో పర్యావరణంపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలి
- సాంకేతిక నిరక్షరాస్యతను ఎలా అధిగమించాలో ఆలోచించాలి
- టెక్, ఇన్నోవేషన్ సమ్మిట్‌లో కేటీఆర్



హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): నూతన సాంకేతిక ఆవిష్కరణలు సమాజ పురోభివృద్ధికి దోహదం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కే తారకరామారావు పిలుపునిచ్చారు. విస్తరిస్తున్న సాంకేతికత సమాజ వికాసానికి దోహదం చేయాలని ఆకాంక్షించారు. టెక్నాలజీ ప్రపంచాన్ని రూపొందించే దిశగా నూతన ఆవిష్కరణలు కొనసాగాలని అభిలషించారు. ఏ సాంకేతికతను ఎందుకు వినియోగిస్తున్నామనే స్పష్టమైన అవగాహన ఆవిష్కర్తలకు ఉండాలని సూచించారు. గురువారం బెంగళూరులో ప్రారంభమైన అంత్రప్రెన్యూర్ టెక్ అండ్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025లో 'డ్రైవింగ్ డిజిటల్ ఇండియా- టెక్నాలజీ అభివృద్ధికి మార్గదర్శనం.. ఆవిష్కరణలు' అనే అంశంపై కేటీఆర్ కీలకోపన్యాసం చేశారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, కానీ, ప్రతి సాంకేతిక ఆవిష్కరణ వెనుక మానవ అవసరాలు, నైతిక విలువలు నిలకడగా ఉండాలని కేటీఆర్ పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఎక్స్‌ఆర్), ఇంటర్నెట్ ఆఫ్ బాడీస్ (ఐవోబీ) వంటి సాంకేతిక పరిణామాలు ప్రపంచాన్ని ఎలా మార్చగలవో వివరించారు. 'రేడియోలు మాయమయ్యాయి, టీవీలు వచ్చాయి, ఇప్పుడు పాడ్‌కాస్టుల హవా నడుస్తున్నది. ఫార్మాట్ మారుతుండొచ్చు, కానీ, మానవ అవసరాలు ఎప్పటికీ మారవు' అని ఉదహరించారు. సాంకేతికతను బాధ్యతగా ఉపయోగించుకోకపోతే అది ప్రమాదకరంగా పరిణమించే ప్రమాదమూ లేకపోలేదని హెచ్చరించారు. భవిష్యత్తు నిర్మాణం అంటే 'జీవించడం కాదు. రేపటిని నిర్మించడం' అని కేటీఆర్ పేర్కొన్నారు. సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని టెక్నాలజీ పురోగతి ఆ దిశగా జరగాలని ఉద్బోధించారు. డ్రోన్స్‌ను వ్యవసాయరంగంలో సమర్థంగా వినియోగించుకోవచ్చునని, అదే సమయంలో అదే డ్రోన్స్ టెక్నాలజీని నెగెటివ్ కోసం వినియోగిస్తే విధ్వంసం ఏ స్థాయిలో ఉంటుందో ఊహించుకోవడమే భయానకంగా ఉంటుందని చెప్పారు. ఏ సాంకేతిక ఆవిష్కరణ అయినా రెండంచుల పదునైన కత్తిలా ఉంటుందని, దానిని వినియోగించే వైఖరిని బట్టి ఫలితాలు ఉంటాయని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితంతో పెనవేసుకుంటున్న కొద్దీ, సాంకేతిక ప్రగతి పెరుగుతున్న కొద్దీ సైబర్‌నేరాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. టెక్నాలజీ సామర్థ్యం అధికంగా ఉన్న యువత సైబర్‌నేరాలకు ఎందుకు పాల్పడుతున్నదో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఒక కాలర్‌ట్యూన్‌తో సైబర్‌నేరాలను అరికట్టలేమంటూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి చురకలు అంటించారు. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ వల్ల జరుగుతున్న దుష్పరిణామాలను ఆపడం ప్రభుత్వాలకు సవాల్‌గా మారిందని వివరించారు.

### సాంకేతిక ప్రగతికి పర్యావరణం అనుసంధానం

సాంకేతిక అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉన్నదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ప్రతి రోజూ భారీ డాటా సెంటర్లను ఏర్పాటుచేస్తున్నారని, అయితే, వాటి కోసం వినియోగించే విద్యుత్తు, నీటి వినియోగంపై ఎవరూ దృష్టి సారించడంలేదని ఆందోళన వ్యక్తంచేశారు. టెక్నాలజీ వల్ల పర్యావరణంపై కలిగే ప్రభావం గురించి తగిన అధ్యయనం లేకుండా ముందుకెళ్తే భవిష్యత్తులో ప్రమాదకర పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. ఐవోటీ, మొబైల్ యాప్‌లు, డాటా స్టోరేజ్ పెరుగుతున్నాయని, అదే సమయంలో వాటివల్ల ఉత్పన్నం అయ్యే పర్యావరణ సమస్యలు ఏ స్థాయిలో ఎదురుకాబోతున్నాయో ఆలోచించాలని సూచించారు.

### సరికొత్త విభజనను అధిగమించాలి

*మాతృభాషల పట్ల జరుగుతున్న వివక్ష గురించి మాత్రమే కాకుండా టెక్నాలజీ తెలిసినవారు, తెలియని వారు అని సమాజంలో ఏర్పడుతున్న సరికొత్త విభజనపై దృష్టి సారించాలని కేటీఆర్ సూచించారు. టెక్నాలజీ నిరక్షరాస్యతను ఎలా అధిగమించాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో డిజిటల్ విభజన పెరుగుతున్న కొద్దీ అంతరం పెరుగుతున్నదని, అది అందరికీ సమానంగా అందినప్పుడే సమాన అవకాశాలు కలుగుతాయని వివరించారు. సాంకేతికతకు అద్దంపట్టిన టర్మినేటర్ సహా పలు హాలీవుడ్ సినిమాల్లోని 'హస్తలా విస్తా' వంటి డైలాగ్‌ను సభికుల హర్షధ్వానాల మధ్య ఉటంకిస్తూ 'నమస్కార శుభవాగళి' అంటూ కన్నడ పలుకులతో కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించడం విశేషం.*



కరీంనగర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్. చిత్రంలో ఎమ్మెల్యే గంగుల

# దక్షిణాదిలో ఎంపీ సీట్లు తగ్గిస్తే దేశం విచ్ఛిన్నం

- ఇక్కడి నిధులు తీసుకెళ్లినా భరిస్తున్నాం.. సీట్లు తగ్గిస్తే మాత్రం ఊరుకోం
- కరీంనగర్‌లో మాజీ ఎంపీ బీ వినోద్‌కుమార్

కరీంనగర్ కార్పొరేషన్, ఫిబ్రవరి 27: దక్షిణాది రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాల పునర్విభజనలో భాగంగా ఎంపీ సీట్లు తగ్గిస్తే దేశం విచ్ఛిన్నమవుతుందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అభిప్రాయపడ్డారు. గురువారం కరీంనగర్‌లోని వాణీనికేతన్ స్కూల్‌లో ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జనాభా లెక్కల ప్రకారం దక్షిణ భారత దేశంలో పార్లమెంట్ సీట్లు తగ్గిస్తే ఎవరూ ఊరుకోరని హెచ్చరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే ఉత్తరాదికంటే దక్షిణ భారతంలో సీట్లు తగ్గుతాయని తమిళనాడు సీఎం స్టాలిన్ చేసిన ప్రతిపాదనలో వాస్తవం ఉన్నదని అన్నారు. స్టాలిన్‌తోపాటు చంద్రబాబు మరింత ముందుకెళ్లి ఎక్కువ మంది పిల్లల్ని కనాలని పౌరులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అయి తే సీట్లు తగ్గవని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చెప్పిన విషయంలోనూ వాస్తవం ఉన్నదని అన్నారు. 1971లో డీలిమిటేషన్ ప్రకటించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దక్షిణా దిలో జనాభా తగ్గుతుందన్న విషయాన్ని గమనించి రాజ్యాంగ సవరణ చేశారని గుర్తుచేశారు. 2001లో వాజ్‌పాయ్ ప్రభు త్వం సైతం రాజ్యాంగ సవరణను మరో 25 ఏండ్ల వరకు పొడిగించినట్టు తెలిపారు. 2026తో ఈ గడువు ముగుస్తుందని, తిరిగి రాజ్యాంగ సవరణ చేసే ఉద్దేశంతోనే అమిత్‌షా ప్రకటన చేసి ఉంటారని భావిస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఉన్నారు.


**GMR HYDERABAD AIR CARGO**
(A Division of GMR Air Cargo and Aerospace Engineering Limited)
Air Cargo Terminal, Rajiv Gandhi International Airport(RGIA), Shamshabad, Hyderabad-500108.

**IMPORT CARGO E-AUCTION**

This notice is for auction of Uncleared Import cargo at **Air Cargo Complex, RGIA**, Shamshabad, through e-Auction by MSTC LTD. (A Govt. of India Enterprise) under E.A.No: 58340, 58348 & 58369.
Note: Re-Auction of Rejected lots will be communicated in MSTC website, Bidders are advised to keep checking website for Auction Dates. **Visit**
www.mstcindia.co.in
www.mstcecommerce.com
**Contact: Smt. Suraiya R Shaik, (Manager-MSTC), 7406047869, 040-23301079 for further details**
**Sd/- AGM-Quality & Compliance.**


# వారితో ఎవ్వరినీ మాట్లాడనివ్వొద్దు!

- బాధిత కుటుంబాలపై పోలీసులు నిఘా
- ఎవరితోనూ వారు మాట్లాడకుండా పహారా



ఎస్ఎల్‌బీసీ బాధితుల కుటుంబీకులను ఎవరితో కలవనివ్వకపోడంతో ఘటనా ప్రాంతానికి దూరంగా చెట్ల కింద కూర్చున్న బాధిత బంధువులు

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ): ఎస్ఎల్‌బీసీ ప్రమాదంలో చిక్కుకున్న వారి కుటుంబసభ్యులు, బంధువులు మీడియాతో సహా ఇతరులు ఎవరితోనూ మాట్లాడకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. బాధిత కుటుంబాలను కంట్రోల్ రూం వద్దే ఉంచి 'తమ కంట్రోల్'లో పెట్టుకున్నారు. ఇందుకు గాను షిఫ్టుల వారీగా వారికి ఇద్దరు పోలీసులు పహారా కాస్తుండటం గమనార్హం. ఈ క్రమంలో బాధితుల బంధువులతో 'నమస్తే తెలంగాణ' మాట్లాడే ప్రయత్నం చేయగా, కంట్రోల్ రూంలోకి వెళ్లకుండా 10 మంది పోలీసులు అడ్డుకున్నారు. తక్షణం ఇక్కడి నుంచి వెళ్లాలంటూ దబాయించారు. ప్రమాదం గురించి వాళ్లు ఏం చెప్తారోనని ఎక్కడికక్కడ కట్టడి చేసినట్టు తోటి కార్మికులు 'నమస్తే తెలంగాణ'తో చెప్పారు. ప్రమాదం జరిగి వారం అవుతున్నా కనీసం తట్టెడు మట్టి తియ్యలేదని, ఇక్కడ గతంలో పనిచేసిన కార్మికులను మరో ప్రాంతానికి తరలించి అక్కడ కూడా పనులు చేయిస్తున్నారని ఇతర కార్మికులు తెలిపారు. మరో మూడు రోజుల సమయం పడుతుందని రెస్క్యూ సిబ్బందితో చెప్పారని తెలిపారు. కనీసం మూడు రోజులైనా పడుతుందని, టన్నెల్ నుంచి వచ్చే నీటి ఊట, మట్టిని తొలగించేందుకు సరైన ప్రయత్నం జరగడం లేదని నమస్తే తెలంగాణతో మైన్ రెస్క్యూ సిబ్బంది తెలిపారు. రెస్క్యూ సిబ్బంది, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా షిఫ్టుల వారీగా పనులు చేస్తున్నాయని తెలిపారు. కంట్రోల్ రూం పక్కనే ఉన్న మీడియా పాయింట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతుండగా బాధితుల బంధువులు, పోలీసులు ఆసక్తిగా వినడం గమనార్హం.

### సార్.. మా వాళ్లు ఎప్పుడొస్తారు?

'సార్ మా వాళ్లు చనిపోయారని అనిపిస్తుంది. వాళ్లు బతికి ఉండే చాన్స్ లేదు. చెప్తున్నా వినకుండా మా వాళ్లు ఆ రాత్రి డ్యూటీకి వెళ్లారు. టన్నెల్ మా వాళ్లను బలి తీసుకున్నది. ప్రభుత్వం కనికరించి వారి కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి రూ.5 కోట్ల చొప్పున పరిహారం చెల్లించాలి' అంటూ ప్రమాద బాధితుల కుటుంబసభ్యులు, తోటి కార్మికులు 'నమస్తే తెలంగాణ'తో చెప్పారు. ప్రెస్‌మీట్ అనంతరం మాజీ మంత్రి హరీశ్‌రావు కంట్రోల్ రూమ్‌లోకి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులంతా అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో 'నమస్తే తెలంగాణ' బాధితులతో మాట్లాడింది. 'మట్టి పడుతుందని అంతకుముందు డ్యూటీ చేసినవాళ్లు చెప్పారు. వెళ్లకపోతే డ్యూటీ ఆపేస్తారేమోనని మా వాళ్లు డ్యూటీకి వెళ్లారు. ఇంకెన్ని రోజులు ఎదురు చూడాలో తెలియదు. వస్తున్నారు.. వెళ్తున్నారు.. తట్టెడు మట్టి తీసిన పాపన పోలేదు. ఏం జరుగుతుందో చెప్పడమే లేదు'.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు


**भारतीय कंटेनर निगम लिमिटेड**
**Container Corporation of India Ltd.**
(भारत सरकार का उपक्रम) (A Govt. of India Undertaking)

**ఇ-టెండర్ కోరుతూ ప్రకటన**

దిగువ తెలిపిన పని కొరకు రెండు ప్యాకెట్ టెండరింగ్ విధానంలో CONCOR ఇ-టెండర్లు కోరుతోంది:

| | |
|---|---|
| టెండరు నం. | CON/AREA-III/ENGG/CMCN/E-84124/2024-25 |
| పని పేరు | DCT/CMCN, నాగలపల్లె, తెలంగాణ వద్ద 3000 చ.మీ. వేర్‌హౌస్ (ప్రిఫ్యాబ్రికేటెడ్) నిర్మాణం మరియు ఇతర పనులు |
| అంచనా విలువ | రూ. 1431.93 లక్షలు (GSTతో సహా) |
| కాంట్రాక్టు కాల వ్యవధి | 12 (పన్నెండు) నెలలు |
| బయానా | రూ. 8,66,000/- |
| టెండరు డాక్యుమెంట్ ధర (వాపసు చేయబడదు) | లేదు |
| టెండరు ప్రాసెసింగ్ ఫీజు(వాపసు చేయబడదు) | రూ.3540/-(అన్ని పన్నులు మరియు డ్యూటీలతో సహా ఇ-చెల్లింపు ద్వారా) |
| టెండరు విక్రయ తేదీ(ఆన్‌లైన్) | 28-02-2025 (15.00 గం.నుండి) 20-03-2025 (17.00 గంటల వరకు) |
| టెండరు దాఖలు తేదీ & సమయం | 21-03-2025 (17.00 గంటల వరకు) |
| టెండరు తెరుచు తేదీ & సమయం | 24-03-2025న 15.00 గంటలకు |

ఆర్థిక అర్హతా ప్రమాణాలు, ఇదే తరహా పనులకు సంబంధించి అనుభవం కొరకు వెబ్‌సైట్ **www.concorindia.co.in** లో లభించే వివరమైన టెండర్ నోటీస్‌ను చూడండి. అయితే పూర్తి టెండర్ డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్ **www.tenderwizard.com/CCIL** నుండి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. తదుపరి ఈ టెండర్‌కు ఏవైనా సవరణలు/అనుబంధం ఉంటే **www.concorindia.co.in, www.tenderwizard.com/CCIL** మరియు సెంట్రల్ ప్రొక్యూర్ మెంట్ పోర్టల్ (CPP)లో మాత్రమే ప్రచురించబడును. దానిని వార్తాపత్రికల్లో పత్రిక ప్రచురణ ఇవ్వబడదు.
**ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఫోన్ నెం.011-41222500**




ఎస్ఎల్‌బీసీ సొరంగంలో పైపులను కట్టింగ్ చేస్తున్న సిబ్బంది



ఎస్ఎల్‌బీసీ సొరంగం లోపల భారీగా ఉబికివస్తున్న నీరు



ఎస్ఎల్‌బీసీ సొరంగం లోపల సహాయక చర్యల్లో నిమగ్నమైన సిబ్బంది

# ఫొటో దిగడమేతప్ప ఆరు రోజుల్లో చేసిందేంది?

- ప్రమాదం జరిగి 6 రోజులైనా పురోగతి లేదు : జగదీశ్‌రెడ్డి

మహబూబ్‌నగర్/నల్లగొండ, ఫిబ్రవరి 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టేముందు జియాలజికల్ సర్వే నివేదిక ఆధారంగా పనులు మొదలుపెట్టకుండా ఒక నేత ఒత్తిడితో ఆదరాబాదరాగా టన్నెల్ పనులు మొదలు పెట్టారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ బృందం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సందర్శన అనంతరం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఆరు రోజులైనా సహాయక చర్యల్లో ఎలాంటి పురోగతి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రులు ఫొటోలు దిగడం తప్ప ఈ ఆరు రోజుల్లో చేసిందేమీ లేదని విమర్శించారు. తన జిల్లాలో ఇంతపెద్ద ఘటన జరిగి ఇన్ని రోజులైనా ఇక్కడకు రావడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తీరికలేదా? అని ప్రశ్నించారు. లోపల చిక్కుకున్న కార్మికలు, ఇంజినీర్ల ప్రాణాలను కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఏమాత్రం లేదని విమర్శించారు. జియలాజికల్ నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు

### నిపుణుల సలహాలు తీసుకోరా?: నిరంజన్‌రెడ్డి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటన జరగడం దురదృష్టకరమని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏదైనా ప్రాజెక్టు రూపకల్పన చేసేముందు సత్వర ఫలితాలు ప్రజలకు అందించాలనే తపన పాలకులకు ఉండాలని చెప్పారు. ఈ ప్రాజెక్టుతో సమానంగా మొదలుపెట్టిన ఏపీకి చెందిన పోతిరెడ్డిపాడును ఆఘమేఘాల మీద పూర్తి చేస్తారని, ఎస్ఎల్‌బీసీ ఎన్నటికీ ఒడవని ముచ్చటగా ఉండాలనే వివక్షను ఆనాడే ఎత్తిచూపామని అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రూ.2,811 కోట్లతో ఈపీసీ కింద చేపట్టాలని జీవో-147 ఇచ్చారని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా హరీశ్‌రావు నేతృత్వంలో దాదాపు 64 కిలోమీటర్ల వరకు టన్నెల్‌ను 11.5 డయాతో మూడేండ్లలోపులోనే పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలలుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి లేకుండా పనిచేస్తున్నదని విమర్శించారు. ప్రాజెక్టు పునఃప్రారంభానికి ముందు సాంకేతికంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని, ప్రభుత్వం ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు.


